# Bhagavad Gita Quiz

5th and 6th Ch.

ప్రశ్న #1

అర్జునుడికి, అర్జునుడు అని కాకుండ ఎన్ని పేర్లు ఉన్నాయి? అవి ఏవి?

జవాబు:

అర్జున, ఫల్గుణ, పార్ధ, కిరీటి, భీభత్స, విజయ, జిష్ణు, శ్వేతవాహన, సవ్యసాచి, కృష్ణ, ధనంజయ .

ప్రశ్న #2

అర్జునుడికి సవ్యసాచి,   జిష్ణు, భీభత్స అనే పేర్లు  ఎలా వచ్చాయి?

జవాబు:

సవ్యసాచి - రెండూ చేతులతో యుద్ధం చేయగలడు కాబట్టి

జిష్ణు - శత్రువులను ఓడించువాడు

భీభత్స - శత్రువులను భయపెట్టువాడు

ప్రశ్న #3

వేదవ్యాసుడిని, వేదవ్యాసుడు, కృష్ణద్వైపాయనుడు అని ఎందుకు అంటారు?

జవాబు:

వేదాలని విభజించి రాశాడు కాబట్టి వేదవ్యాసుడు, రెండు పాయల మధ్యలో (లంకలో) పుట్టాడు కాబట్టి ద్వైపాయనుడు , కృష్ణ (నలుపు) రంగులో ఉంటాడు అని అంటారు

ప్రశ్న #4

మనిషి పుట్టెటప్పుడు నాలుగు ఋణాలతో పుడతాడంటారు . అవి ఏమిటి?

జవాబు:

- దేవ ఋణం
- ఋషీ ఋణం
- పీతృ ఋణం
- మనుష్య ఋణం

ప్రశ్న #5

విరాటరాజు కొలువులో చేరిన పంచపాండవులు మరియు ద్రౌపది ఎంచుకున్న పేర్లు ఏమిటి?

జవాబు:

ధర్మరాజు - కంకుభట్టు

భీమసేనుడు – వలలుడు

అర్జునుడు - బృహన్నల

నకుల – గ్రంధీకుడు

సహదేవులు – తంతీపాలుడు

ద్రౌపది  -  సైరంధ్రి

ప్రశ్న #6

ఆచార్యాత్ పాదమాద్దతే. పాదం శిష్యః స్వమేధ్యయాపాదం సబ్రహ్మచారిభ్యః పాదంకాలక్రమేణ చ.ఈ శ్లోకం యొక్క అర్థం ఏమిటి?

జవాబు:

1/4th will get from Acharya
1/4th by sisya's   own intelligence
1/4th from is his daily routine including karma, jnana paths along with following brahma jananis
1/4th over the period of time

ప్రశ్న #7

పరమాత్ముడు చెప్పిన యోగం. ఏది? అది లోకంలో ఎలా వ్యాపించింది?

జవాబు:

నిష్కామ కర్మయోగం(కర్మయోగం )పరమాత్ముడు సూర్యుడికి చెప్పాడు.

సూర్యుడు మనువుకి ,మనువు ఇక్ష్వాకురాజునకు చెప్పెను.

ప్రశ్న #8

నిష్కామకర్మయోగమును ఆత్మ పరంగా అన్వయించి చెప్పండి?

జవాబు:

ఆత్మ –కృష్ణపరమాత్మ

బుద్ధి – సూర్యుడు

మనువు – మనస్సు

ఇక్ష్వాకు – ఇంద్రియాలు(చెరకు)

ఆత్మ యొక్క ప్రకాశాన్ని బుద్ధి యందు, మనస్సు యందు, ఇంద్రియములందు ప్రసరింపచేయడం.

ప్రశ్న #9

పురంజనోపాఖ్యానము ఎప్పుడు ఎవరు ఎవరికి చెప్పారు?

జవాబు:

నారదుడు , ప్రాచినబర్హి అనే రాజు కి చెప్తారు.( As the king wants to gain pure wisdom through which he can be freed from the bonds of karma. he approaches Narada to gain the same. Narada starts reciting the story)

ప్రశ్న #10

రాజర్షి  అని ఎవరిని అంటారు?

జవాబు:

రాజు అయి ఋషి అయిన వారిని   రాజర్షులందురు

ప్రశ్న #11

జ్ఞానయోగము ఎన్ని ప్రకారణాలుగా విభజించారు ? అవి ఏవి ?

జవాబు:

- దివ్యజ్ఞానము
- దివ్యకర్మ
- యజ్ఞము
- జ్ఞానము

ప్రశ్న #12

జన్మరహితుడు,జగన్నియామకుడైన పరమాత్ముడు. మరి  ఇన్ని

జన్మలెందుకు ఎత్తుతున్నాడు?

జవాబు:

పరమాత్ముడు జన్మరహితుడు,జగన్నియామకుడు అయినప్పటికి కూడ ధర్మం క్షయించినప్పుడు, అధర్మం వృద్ధినొందినప్పుడు తన మాయాశక్తి చేత ప్రకృతిని తన ఆధీనం చేసుకుని లోకోద్ధరణకు జన్మించుచున్నాడు.

ప్రశ్న #13

కృష్ణ భగవానుని దగ్గర గీత వినటానికి  అర్జునునికి అర్హత ఏమిటి?

జవాబు:

అనన్యభక్తి , శరణాగతి, పరమ మిత్రుడు.

ప్రశ్న #14

మనుష్యులలో వివేకవంతుడైన వాడు (జ్ఞాని) ఎలాంటి ఫలితమును పొందుతాడు?

జవాబు:

కర్మని అకర్మ గా ఆకర్మని కర్మగా చూసే  వాడు జ్ఞాని. క్రమంగా ఆత్మసాక్షాత్కారమును కలుగుటచే అతడు సమస్త కర్మలను ఆచరించిన ఫలితమును పొందును.

ప్రశ్న #15

కర్మను ఎలా ఆచరించవలెను?కర్మ దేనిచే  దగ్ధమగును?

జవాబు:

కోరిక లేకుండగను  కర్మ గూర్చిన కర్తృత్వముతో గూడిన సంకల్పములేకుండగను ఆచరించవలయును.జ్ఞానముచే కర్మ దగ్ధమగును.

ప్రశ్న #16

నిత్యసత్వస్థితి అంటే  ఏమిటి?

జవాబు:

ద్వంద్వాలకు అతీతమైన స్థితి. నిత్య సత్వ స్థితి

ప్రశ్న #17

కర్మ,   అకర్మ, వికర్మ ఆంటే ఏమిటి?

జవాబు:

కర్మ అనగా శాస్త్ర చోదితమైన కర్మవికర్మ అనగా శాస్త్ర నిషేదితం అకర్మ అనగా కర్మాతీత స్థితికర్మలో అకర్మ ని, అకర్మ లో కర్మ ని చూడగలిగినవాడు యోగి. ఇక్కడ దేహాది చేష్టలు కర్మ, వాటి అన్నిటికి ఆధారభూతమైన ఆత్మ చైతన్యం అకర్మ. అందుకు మనం కర్మ చేస్తున్నప్పుడు కూడా అకర్మ అంటే దానికి ఆధరమైన ఆత్మ చైతన్యము అందే దృష్టి ఉంచాలి.

ప్రశ్న #18

మనుష్య  కర్మకి ప్రేరణ ఏమిటి?

జవాబు:

కామ,   సంకల్పాలు

ప్రశ్న #19

 4వ అధ్యాయములో రకరకాల యజ్ఞాల గురించి చెప్పారు. అవి ఏవి?

జవాబు:

దేవ, బ్రహ్మ ,ఇంద్రియ సంయమ, శబ్దాది విషయ నిరోధ, మనో నిగ్రహ,ద్రవ్య, తపో,యోగ,స్వాధ్యాయ, జ్ఞాన, ప్రాణాయామ, ఆహారనియమ యజ్ఞములు.

ప్రశ్న #20

భగవద్గీత యొక్క లక్ష్యం ఏమిటి? లేదా జీవుడి  యొక్క లక్ష్యం ఏమిటి?

జవాబు:

The goal of our soul is to attain moksha.యజ్ఞము, ఈశ్వరార్పణ బుద్ధి తోకర్మ చేసి, జ్ఞానం పొంది, లోకసంగ్రణార్థం కర్మ చేసి ముక్తి పొందడం.

ప్రశ్న #21

కృష్ణ పరమాత్ముడు, మనము తీసుకునే ఆహారము ఎలా ఉండాలని చెప్పాడు ?

జవాబు:

సాత్త్వికాహారం పరమాత్మునికి అర్పణ చేసి నియమిత కాలంలో భుజించవలెను.

ప్రశ్న #22

కర్మాచరణ ఆంటే ఏమిటి?

జవాబు:

కర్మాచరణ అంటే శాస్త్రనియమితమగు కర్మ చేయడం

ప్రశ్న #23

యజ్ఞము అనగా  నేమి?

జవాబు:

ఈశ్వరార్పణ బుద్ధితో చేసే కర్మ  యజ్ఞము.

ప్రశ్న #24

సంపదలు ఎన్ని రకాలు?

జవాబు:

రెండు రకాములు

- దైవ సంపద
- అసుర సంపద.

ప్రశ్న #25

అన్ని ధర్మాల్లోకి ఉత్తమమైన ధర్మం ఏది?

జవాబు:

పరమాత్ముని శరణు పొందడం.

ప్రశ్న #26

యోగమార్గ పరంగా అర్జునుడి యొక్క రథం దేనికి గుర్తు?

జవాబు:

అర్జునుడి  రథం శరీరము, గుర్రములు ఇంద్రియములు, రథసారధి కృష్ణపరమాత్మ  ఆత్మ,అర్జునుడు జీవుడు.

ప్రశ్న #27

లోకంలో మాయ ఏవిధముగా  ప్రకటం  అవుతుంది?

జవాబు:

- అద్దము మీద పడిన దుమ్ములాగ
- శిశువును  కప్పిన మాయ లాగా
- నిప్పుని కప్పిన పొగ లాగా.

ప్రశ్న #28

శ్రీ కృష్ణుడు   సామాన్యులకి కూడ అర్థమయ్యేటట్లు  ఉపమానం చెప్పాడు. అది ఏమిటి?

జవాబు:

మురికి బట్టలు చాకలికి  వేసినప్పుడు కానీ ,శిశిరంలో  ఆకులు రాలినప్పుడు కానీ  బాధ పడము. ఎందుకంటే  అవి తిరిగి

వస్తాయని ధైర్యము .మరణము అంతే జీవుఁడు జీర్ణ దేహమును విడిచి నూతన దేహమును చేరును కనుక మరణము దుఃఖించవలసిన విషయము కాదు .

ప్రశ్న #29

శ్రీ కృష్ణ భగవానుడు రెండు చోట్ల మాత్రమే దేవతలిని పూజించ వద్దని కనిపిస్తుంది . అవి ఎక్కడ ?

జవాబు:

గోవర్ధన గిరిని పూజించమనిచెప్పినప్పుడు. ఇది కేవలం ఇంద్రుని దర్పం అణచడానికి. అలాగే ఋషి పత్నుల యజ్ఞమునకై ఉంచిన పధార్ధములను అడగమని ఆకలి తో ఉన్న తన స్నేహితులని పంపినప్పుడు. ఈ సంఘటన జరిగినప్పుడు ఋషులు మొదట తిరస్కరించినా తమ పత్నులని చూచి బుద్ధి తెచ్చుకోడం చెప్పారు ("కట కటా మోసపోయితిమి కాంతల పాటియు బుద్ధి లేదు") .ఇక్కడ యజ్ఞములను కర్మ లంపటత్వం తో కాకుండా యజ్ఞేశ్వవరుడైన పరమాత్మ కి అర్పణ బుద్ధి తో చెయ్యాలని చెప్పడమే పరమాత్మ ఉద్దేశం.

ప్రశ్న #30

స్థిత ప్రజ్ఞత అంటే ఏమిటి ?

జవాబు:

ప్రజ్ఞ అనగా బుద్ధి యొక్క చైతన్యం, దాన్ని పరమాత్మ విషయం పై స్థితంగా ఉంచడం స్థితప్రజ్ఞత.గీత చెప్పిన ఆదర్శ పురుషుడు, పరిపూర్ణుడు, సిద్ధ స్థితి కి చేరుకున్నవాడు స్థితప్రజ్ఞుడు.

ప్రశ్న #31

విషయ చింతన ఏ విధముగా జీవుడి వినాశనానికి కారణం అవుతుంది ?

జవాబు:

ధర్మ బద్ధమైన ఆధ్యాత్మిక మైన సంతోషకరమైన జీవనానికి ఈ విషయ చింతన అవరోదం అవుతుంది .1) స్వార్థ పెరుగుతుంది 2) ఎదుటవారి మాటల్లో మంచి గ్రహించక పోవడం 3) విపరీతమైన ఆలోచన 4) ఆ ఆలోచనలలోనుంచి వచ్చే

అశాంతి, కోపం 5) ఇవన్నీ దుష్కర్మలకు దారి తీస్తాయి 6) అశాంతి జీవనం అశాంతి మరణం 7) వృధా అయిన జీవిత కాలంజనన మరణ చక్రంలో జీవుడు శ్లేష్మం లో పడిన ఈగ లాగా కొట్టుకుంటూ ఉంటాడు.

ప్రశ్న #32

మిథ్యాచారము  అంటె ఏమిటి?

జవాబు:

మిథ్యాచారమంటే కపటమైన ఆచరణ అని  అర్థము. కేవలము ఇంద్రియములను బలవంతముగా అణిచి , మనసును ప్రపంచ విషయములపై ఆసక్తి, లేక  వాంఛ వుండటమును మిథ్యా చారమందురు

ప్రశ్న #33

యజ్ఞములు ఎందుకు చేయాలి?

జవాబు:

యజ్ఞం చేయడం ద్వార యజ్ఞ ఫలం దేవతలకి అంది. దేవతలు తృప్తి చెంది మన కోరికలు( వర్షాలు,సుఖః శాంతులు, మోక్షము)తీరుస్తారు.

ప్రశ్న #34
జ్ఞానులు ఏ విధమైన కర్మ చెయ్యాలి? ఎందుకు చేయాలి?

జవాబు:

ఫలాసక్తిరహితుడై కర్మ చెయ్యాలి .లోకక్షేమము కొరకు .

ప్రశ్న #35
ఆత్మ జ్ఞానము దేనిచే కప్పబడుచున్నది? ఏ విధముగా కప్పబడుచున్నది?

జవాబు:

పొగ చేత అగ్ని,మురికి చేత అద్ధము,మావి చేత గర్భమందు శిశువు ఎలా కప్పబడిఉన్నాయో.అలానేఆత్మ జ్ఞానము కామముచే కప్పబడుచున్నది.

ప్రశ్న #36

ధ్యానము చేయువారు ఆసన పద్ధతి ఎలా ఉండవలెను?

జవాబు:

శిరస్సు,కంఠము, శరీరముసమానంగా ఉంచి , ధ్యానం పూర్తి అయ్యే అంతవరకు కదలకుండా కూర్చోవాలి.

ప్రశ్న #37

Which sloka is favorite for guruvu garu in Chapter 5.

జవాబు:

భోక్తారం యజ్ఞ తపసాం సర్వ లోక మహేశ్వరం సుహృదం సర్వ భూతానాం జ్ఞాత్వామాం శాంతిమృచ్ఛతి

ప్రశ్న #38

యోగాభ్యాసం చేసేవారు ఎలాంటి నియమాలు పాటించాలి?

జవాబు:

మితాహారము, మితవిహారము, మితకర్మ, మిత నిద్ర,
మితజాగరణ,కలిగి వుండాలి. దేనియందైనా మితంగా ప్రవర్తించాలి.

ప్రశ్న #39

ధ్యానము చేసే ముందు, ధ్యానం చేసేవారికి ఎలాంటి లక్షణములు కలిగి ఉండాలి?

జవాబు:

ధ్యానయోగి, ప్రశాంతుడు, మనోనిగ్రహం, బ్రహ్మచర్యమును పాటిస్తూనిశ్చలుడై ఉండాలి.

ప్రశ్న #40

యోగాభ్యాసం చేసేవారు ఎలాంటి నియమాలు పాటించాలి?

జవాబు:

మితాహారము, మితవిహారము, మితకర్మ, మిత నిద్ర,
మితజాగరణ,కలిగి వుండాలి. దేనియందైనా మితంగా ప్రవర్తించాలి.

ప్రశ్న #41

ధ్యానము చేయువారు   ఆసన పద్ధతి ఎలా ఉండవలెను?

జవాబు:

శిరస్సు,కంఠము, శరీరముసమానంగా ఉంచి ,   ధ్యానం పూర్తి అయ్యే అంతవరకు  కదలకుండా కూర్చోవాలి.

ప్రశ్న #42

సన్యాసి అని ఎవరిని అంటారు ?

జవాబు:

కోరికల్ని త్యజించి, కర్మల నుంచి విముక్తి పొందిన వాడు సన్యాసి.

ప్రశ్న #43

యోగికి , భోగికి  తేడాఏమిటి?

జవాబు:

శరీరాన్ని సుఖపెట్టుకొంటూ ఎవరైతే గడుపుతారో వాడు భోగి.శరీరాన్ని నిలబెట్టుకొంటూ దానిని నియంత్రణ చేస్తు సిద్ధి

పొందటానికి వినియోగించుకునే వాడు యోగి.

ప్రశ్న #44

ధ్యానయోగికి ఉండవలసిన ముఖ్యమైన 3 లక్షణములు ఏవి?

జవాబు:

శ్రద్ధ,  వైరాగ్యము,అభ్యాసము,

- ఏకాగ్రత
- శరీర పరిమితి మీద దృష్ఠి
- సమదృష్ఠి.

ప్రశ్న #45

ఎలాంటి సాధన చేస్తే మనస్సునిస్వాధీనపరుచుకోగలుగుతాము?

జవాబు:

బాహ్య విషయభోగములందు చింతన చేయక దృష్టి

భ్రూమధ్యమందు స్థిరముగా ఉంచినాసికమందు ప్రసరింస్తున్న

ప్రాణవాయువు సముస్థితిలో  ఉండాలి. దీని ప్రభావము

మనస్సు,బుద్ధి,ఇంద్రియము సాధకుని వశములోకి వచ్చును.

ప్రశ్న #46

కర్మ ఫలం ఈశ్వరార్పణ చేస్తూ యోగ సిద్ధి కాకుండానే
మరణిస్తే,వారు ఎలాంటి సద్గతిని పొందుతారు ?

జవాబు:

వారి సాధనని పట్టి సదాచారులైన సంపన్నుల ఇంట్లో కానీ ఇంకా
సాధన పండితే యోగుల ఇంట్లో కానీ పుట్టిస్తారు పరమాత్మ

ప్రశ్న #47

కర్మ ఫలం ఈశ్వరార్పణ చేస్తూ యోగ సిద్ధి కాకుండానే
మరణిస్తే,వారు ఎలాంటి సద్గతిని పొందుతారు ?

జవాబు:

వారి సాధనని పట్టి సదాచారులైన సంపన్నుల ఇంట్లో కానీ ఇంకా
సాధన పండితే యోగుల ఇంట్లో కానీ పుట్టిస్తారు పరమాత్మ

ప్రశ్న #48

భగవంతుడి  యోగులందరిలో స్రేష్ఠమైనవాడు ఎవరు?

జవాబు:

Guruvugaru cheppina prakaramఎవరు నాయందు మనస్సు

నిలిపిశ్రద్ధతో ధ్యానించుచున్నాడో అట్టివాడు సర్వస్రేష్ఠుడు.Sarva pranamalu   and sukh dukhalu Samanga chuchavadu parama sresthudulthara sukhadukhalu thanvi ankunavadu

ప్రశ్న #49

సుఖములలో  ఉత్తమమైన సుఖం ఏది?దానిని ఎవరు

పొందుతారు?

జవాబు:

ప్రశాంతుడు పాపరహితుడు ప్రాపంచిక కార్యాలలో ఆసక్తి లేకుండా

సచ్చితానంద జ్ఞాన రూపము .అనుభవం పొందుట మహా సుఖం.

ప్రశ్న #50

అవతారం అంటే ఏమిటి?

జవాబు:

దేవుడు అవసరం ఉన్నప్పుడు తనకు తానుగా భూమి మీదకి రావటం అవతారము అంటారు.Because of this dharma samasthapana

ప్రశ్న #51

భగవంతుడి  స్వరూపము ఎలాంటిది ?

జవాబు:

Bhagavan is the benefactor of all the yagna (karma) and tapas (jnana). He is the king of the whole universe. He is the best friend to the whole universe.

ప్రశ్న #52

ఆత్మధ్యానంలో ఉన్న యోగి యొక్క మనస్సుని దేనితో పోల్చవచ్చును?

జవాబు:

గాలివీచని చోట దీపము కదలకుండా  ఎలానిశ్చలంగా ఉంటుందో . అలానే  ఆత్మధ్యానములో ఉన్న యోగి మనస్సు నిశ్చలముగా ఉండును.Nadhi lo nava tho

ప్రశ్న #53

ధ్యానము ఎందుకు చెయ్యాలి?

జవాబు:

1.అంతఃకరణము యొక్క నిర్మలత్వము కోసం

2.Dhyana has to be done to become a yogi by the follower of all margas. E.g..   Karmaacharana person can become a karma yogi by dhyana. Similarly followers of bhakti yoga, Jnana yoga all have to do it to become a yogi.

3. Meditation is the only way for the seeker to get established in the eternal essence

ప్రశ్న #54

కూటస్థత్వము అంటే ఏమిటి

జవాబు:

1.Kutastha (Sanskrit) [from kuta the highest, summit + stha standing] Standing at the summit; in philosophy holding the highest position, the primordial divinity; hence often a synonym for Isvara (the divine-spiritual monad) or akshara (the imperishable). Also used for akasa and mulaprakriti. Thus whether in the galaxy, solar system, or a monadic individual such as man, it stands for the indwelling highest monad.It also means seeing the inner self between the eye brows

2.నిశ్చలత్వము,నిర్వికారత్వము.

ప్రశ్న #55

ధ్యానయోగంలో రెండు అవస్థలు ఉన్నాయి. అవి ఏవి?

జవాబు:

1) ఆరురుక్ష అవస్థ (సాధనలో మనం ఉన్నటువంటి స్థితి)

2) ఆరూఢ.అవస్థ (సాధన సిద్ధించిన స్థితి).

# End of quiz